# డిజిటలైజ్ కానున్న ఆర్టీసీ సేవలు

## ఏపీఎస్ ఆర్టీసీ తో ఈబిక్స్ క్యాష్ ఒప్పందం

విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ఆర్టీసీ))కి చెందిన బస్ టికెటింగ్, ఛార్జీల వసూల్ సేవలు ఆటోమేట్, డిజిటలైజ్ చేయనున్నట్లు ఈబిక్స్ క్యాష్ ఛైర్మన్ రాబిన్ రైనా తెలిపారు. ఇందులో భాగంగా 14 వేల 950 బస్సుల కోసం ఇంటెలిజెంట్ ట్రాన్స్పోర్ట్ మేనేజ్మెంట్ సిస్టమ్ రూపకల్పన, డెవలప్, మెయింటెన్ చేయనున్నామన్నారు. ఈబిక్స్ క్యాష్ ఇంటెలిజెంట్ ట్రాన్స్పోర్ట్ మేనేజ్మెంట్ సిస్టమ్ ఎలక్ట్రానిక్ టికెటింగ్ మెషీన్లు, సాఫ్ట్వేర్, టికెటింగ్, కలెక్షన్ సహా అన్ని అంశాలు ఆటోమేట్ చేయడానికి ఉపయోగపడుతుందన్నారు. ఏదైనా ఆదాయానికి గండిపడితే దాన్ని చక్కదిద్దడం, ప్రయాణీకులకు వేగవంతమైన సేవలు, రియల్ టైమ్లో బస్సు ప్రయాణించే మార్గంలో ఆర్థిక వ్యవహారాలు, లావాదేవీలు ట్రాక్ చేయడం, ఆడిట్ నిర్వహణ, క్రమబద్ధమైన ఎంఐఎస్, రియల్ టైమ్ డేటా వంటివన్నీ ఇది సమకూర్చుచుందన్నారు. రవాణా సంస్థ నిర్వహించే అన్ని బస్సుల్లో మానవ వనరులను గరిష్ఠస్థాయిలో ఉపయోగించుకునేలా ఇది చూస్తుం దన్నారు. ఈ కాంట్రాక్ట్ వ్యవధి పని అమల్లోకి వచ్చిన తేదీ నుంచి ఐదేళ్ల పాటు ఉంటుందన్నారు. రాబోయే కొద్ది నెలల్లో కార్యాచరణను ప్రారం భించాలని భావిస్తున్నామని పేర్కొన్నారు. సాంకేతిక పరిష్కారాలను ఆర్థిక పరిష్కారాలతో ఒక్కటి చేసి వాటిని సముచిత రంగంలో అమలు చేసేందుకు ఈబిక్స్క్యాష్ సాగుతున్న దిశలో ఇది మరో అడుగన్నారు. భారతదేశం, ఆగ్నేయాసియా దేశాలలో 6 లక్షల 50 వేలకు పైగా ఫిజికల్ ఏజెంట్ డిస్ట్రిబ్యూషన్ అవుట్లెట్లు "ఫిజిటల్" వ్యూహంతో నిర్వహించే కీలక వ్యాపా రాలలో ఈ బిక్స్ క్యాష్ అగ్రగామిగా ఉందన్నారు.